# సంగ్రహణాత్మక మదింపు -1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 8) (గరిష్ఠ మార్కులు:80) (సమయం : 2.45 గం॥

---

మార్కులు: 60 పార్టు - ఎ

విద్యార్థులకు సూచనలు :

1) విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2) విద్యార్థి విభాగం - ఎ కి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో రాయాలి.
3) విభాగం - బి కి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధానపత్రానికి జతచేసి ఇవ్వవలెను.
4) విభాగం - బి కి సంబంధించిన జవాబులు, విభాగం - ఎ సమాధాన పత్రంలోరాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

* * *

<u>విభాగం - ఎ</u>

*I. <u>అవగాహన - ప్రతిస్పందన</u> : (24 మార్కులు)*

1. క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని రాయండి. *1×8=8*

వితతోల్కాశనిపుంజ ..............................................
..............................................
..............................................
.............................................. భయంబందగన్.

(లేదా)

చదువది యెంతగల్గిన ..............................................
..............................................
..............................................
..............................................భాస్కరా !

[ Turn Over...

2. ఈ క్రింది పరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయుము. 4×1=4

అజంతా చిత్రాలలో అధిక భాగం జాతక కథలే.సిద్ధార్థుడు జన్మించడానికి పూర్వం గౌతమ బుద్ధుడు కొన్ని వందల జన్మలెత్తినాడని బౌద్ధమతస్తుల నమ్మకం. పూర్వజన్మలో బుద్ధుని జీవిత చరిత్రలే జాతక కథలు. ఉత్తమ మానవ జన్మలనే కాకుండా పక్షిరాజుగా, గజేంద్రుడుగా ఎన్నెన్నో జన్మలను ఆయన యెత్తినట్లు జాతక కథలు పేర్కొంటున్నాయి. ఈ వివిధ జన్మలలో కొన్నింటికి సంబంధించిన ఘట్టాలను అజంతా చిత్రాలలో చూడవచ్చు.

ప్రశ్నలు : అ) బౌద్ధమతస్తుల నమ్మకం ఏమిటి?

ఆ) ఎవరి జన్మలకు సబంధించిన ఘట్టాలను అజంతా చిత్రాలలో చూడవచ్చు?

ఇ) ఈ పేరా ఏ కథలను గురించి చెప్పబడింది?

ఈ) పైపేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచేయండి.

3. ఈ క్రింది అపరిచితగద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయుము. 4×1=4

ఆసేతు శీతాచలం వ్యాపించిఉన్న భారతదేశం అతి ప్రాచీనమైనది. ఈ సువిశాలమైన దేశంలో అనేక భాషలు, అనేక ఆచార వ్యవహారాలు, అనేక జాతులు తమ తమ విశిష్ట లక్షణాలతో విలసిల్లుతూ ఉన్నవి. ఇంత అనంతమైన వైవిధ్యం ప్రపంచంలో మరే దేశంలోనూ లేదనడానికి సందేహించవలసిన అవసరం లేదు. అలనాడెప్పుడో ఈ దేశంలో ఏభై ఆరు స్వతంత్ర రాజ్యాలుండేవట. సాంస్కృతికంగా భారతీయులను ఈ 56 ప్రభుత్వాలు విడగొట్టలేక పోయినవి. ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా, తన ఊరిలో దొరికిన నీళ్ళనే కలశంలో పోసి సర్వ భారత పవిత్ర నదులన్నీ తన సన్నిధిలో ఉన్నాయని భావించే "జాతీయ సమైక్యతా హృదయం" భారతీయునికే సొంతం.

ప్రశ్నలు : అ) ప్రపంచంలో మరే దేశంలోనూ లేని వైవిధ్యం భారతదేశంలో ఏముంది?

ఆ) ఇంట్లో జరిగే శుభకార్యానికి కలశంలో పోసే నీరు ఏ ప్రాంతానిది ?

ఇ) భారతీయునికి "జాతీయ సమైక్యతా హృదయం" ఉన్నదనడానికి హేతువు ఏది?

ఈ) పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచేయండి.

[ Contd...3

4. ఈ క్రింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయుము. 4×1=4

చదువు జీర్ణమైన స్వాంతంబుపండును
తిండి జీర్ణమైన నిండు బలము
చెఱువుగూర్చు రెండు జీర్ణముల్‌గాకున్న
విశ్వహిత చరిత్ర వినరమిత్ర

ప్రశ్నలు : అ) ఏది జీర్ణమైతే మనసు పరపక్వమౌతుంది?

ఆ) చదువు, తిండి జీర్ణంకాకపోతే ఏమవుతుంది?

ఇ) ఈ పద్యానికి మకుటం ఏది?

ఈ) పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

5. క్రింది అపరిచిత పద్యం చదివండి. ప్రశ్నలకు సరియైన సమాధానాలు రాయండి. 4×1=4

మగని కాలమందు మగువ కష్టించిన
సుతుల కాలమందు సుఖమునొందు
కలిమి లేమి రెండు గలవెంత వారికి
విశ్వదాభిరామ వినురవేమ !

ప్రశ్నలు : అ) మగడు సంపాదించే కాలంలో ఎవరు కష్టపడాలి ?

ఆ) ఎంతవారికైనా ఏమేమి వస్తాయి?

ఇ) ఈ పద్యం ద్వారా నీవేమి గ్రహించావు ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

*II. <u>వ్యక్తీకరణ - సృజనాత్మకత</u> : (36 మార్కులు)*

క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయుము. 2×2=4

6. వినత తన విముక్తి కోసం కొడుకు మీద ఆశపెట్టుకుంది కదా ! ఈ కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల నుండి ఏమి ఆశిస్తున్నారు ?

7. "దేశానికి కుటుంబ వ్యవస్థ వెన్నెముక" అని ఎట్లు చెప్పగలవు?

క్రింది వానిలో ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు *10 లేక 12* వాక్యాల్లో సమాధానం రాయుము. **4×8=32**

8. "శ్రమైక జీవన సౌందర్యం" గురించి సొంత మాటల్లో రాయండి ?

*(లేదా)*

"సమర్థులైన కొడుకులు తల్లిదండ్రుల కష్టాలను తొలగిస్తారు". ఈ మాటలను సమర్థిస్తూ సొంతమాటల్లో రాయండి.

9. అజంతా గుహలు గొప్పదనాన్ని వివరిస్తూ వ్యాసం రాయండి.

*(లేదా)*

కుటుంబ వ్యవస్థ బాగా కొనసాగాలంటే మనమేం చేయాలో రాయండి.

10. "హద్దులు-హద్దులు" నాటిక ద్వారా రచయిత ఇచ్చిన సందేశాన్ని సొంత మాటల్లో రాయండి ?

*(లేదా)*

"గుశ్వం" నాటికలో మీకు నచ్చిన హాస్య సంఘటనను రాయండి.

11. వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం సరికాదని ప్రజలకు తెలియజేయడానికి కరపత్రం తయారుచేయండి.

*(లేదా)*

పాఠం ఆధారంగా గరుడునికీ, కద్రువ కుమారులకూ మధ్య జరిగిన చర్చను సంభాషణ రూపంలో రాయండి.

గరుత్మంతుడు : నాగులారా! నా దాస్యం పోయే ఉపాయం చెప్పండి.

నాగులు : మిక్కిలి బలపరాక్రమములుగల నీవు....